Regd. No. B/NL 18

ఏడుప్రతి 40 పైసలు

శుక్రవారం 11-4-75

దోమల బాధనుండి
శాశ్వతముగ రక్షించుకొండి
**దోమతెరలు**
అనేక క్వాలిటీలలో, సైజులలో
లభించును.

మాడర్న్ స్టోర్సు
ట్రంకురోడ్డు - నెల్లూరు

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 47 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 15

రామాయణంలో పిడకల వేట ★ ★

# విశ్వనాథ - శ్రీశ్రీ విరసం!

( మా హైదరాబాదు విలేఖరి )

ఆనందనామ సంవత్సరం అందరికీ కాకపోయినా మొత్తంమీద ఆనందంగానే వెళ్లిపోతూంది. రాబోయే రాక్షసనామ సంవత్సరం పేరువరకు భయంగానేఉంది; మరి వెళ్ళేప్పుడు చెప్పుకోవాలి చుట్టమై వచ్చి దయ్యమై వెళ్తుందేమో! లేక స్నేహశీలత చూపి ఆనందను మరపిస్తుందేమో!

మొత్తంమీద ఆనందనామ సంవత్సరం ప్రశాంతంగా గడిచింది; చెప్పుకోతగిన ఒడుదుడుకులులేవు. పైగా తెలుగువాడికి నేను తెలుగువాడినని చెప్పుకోతగిన గర్వ కారణమైంది. బలం, బలగంవుండి భారత ప్రభుత్వం భావసమైక్యత సాధించలేక పోయినా, యీ సంవత్సరంలో తెలుగువారు ఆ కార్యసాధనలో కృతకృత్యులయ్యారు. తాలూకాస్థాయివరకు ప్రభుత్వయంత్రాంగం తెలుగులోనే వ్యవహరించడం అలవరచుకుంది. భాషాప్రయుక్త రాష్ట్రాలవాదనకు బలం అదేకదా! ప్రజలభాషలోనే ప్రభుత్వ కార్యక్రమాలు జరగడం- మళ్ళీ ఆటంకాలు రాకపోతే-రాబోయే రెండుమూడు ఏళ్లలో జిల్లాస్థాయి, సెక్రెటేరియేట్ వరకు సాగిపోతుందికూడా!

దానికి కారణం వెంగళరావు ప్రభుత్వం అనే చెప్పాలి. తెలుగుపాలు ఎక్కువగా వున్న మంత్రివర్గం ఆయనది. ఇంతవరకు ముఖ్యమంత్రులకు తెలుగుతనంపైకంటే ఇంగ్లీషు భాషపై ప్రాగల్భ్యం హెచ్చు. కాలేజీ చదువులతోసహా విద్యాబోధనను తెలుగులో చేయించడానికి కారణమయిన బ్రహ్మానందరెడ్డి. రాబోయే తరాలవారి తలరాతలతో జూదమాడడానికిసిద్ధపడ్డాడుకాని, ప్రభుత్వంతో పనులు, ప్రమేయం ఉండవల్సిన ప్రజలకు సహాయంగా తెలుగును అధికారభాషగా చేయడానికి పూనుకోలేదు. ఎందుకంటే ఇంగ్లీషువచ్చిన (లేక వచ్చుననుకొనే) దుకాసీల "పైరవీ" చెడుతుంది. నిజానికి సంజీవరెడ్డిగారి బ్రహ్మానందరెడ్డిగారి కల్పుకంటే దీనిని ఇంతకంటే హెచ్చు శీఘ్రగతిని సాధించేవారు.

అదేవిధంగా శతాబ్దాలతర్వాత మేమంతా తెలుగువారమనుకొనే అవకాశం కల్పించే ప్రపంచ తెలుగుమహాసభలను నిర్వహించేందుకు శీవ్రకృషి చేయలేదు. దానివలన వాటికివచ్చే ప్రయోజనం లేదుకూడా! అయినా సభలను జరపాలను కున్నవారే. అయితే దేశాలమకన్న మంచి పని వాయిదావడడానికి రెండు ఆందోళనలుచ్చి, సమైక్యతకు, భావ సమైక్యతకు భాష ఆధారమా అనే మూల సిద్ధాంతానికి ముప్పు వచ్చింది. ఆ కారణంగా ప్రశాంతతకల్గిన వెంగళరావు ప్రభుత్వకాలంలోనే ప్రపంచ తెలుగు మహాసభలు జరిపే కార్యక్రమానికి అవకాశం దొరికింది. ముఖ్యమంత్రి కావాలనుకుంటే వచ్చిన అవకాశంకాదు.

దాదాపు డిసెంబరునుండి మహాసభలకు సన్నాహాలు ప్రారంభమయాయి. పెద్దఎత్తున ప్రయత్నాలు సాగాయి. రాష్ట్రంలో అన్నిప్రాంతాల ప్రత్యేకతలు

-కొరవ 6 వ పేజీలో

ఈ 'రాక్షస' నామ
సంవత్సరంలో కూడా
మార్కెట్ లో
దైవత్వమనేది
కాస్తోకూస్తో దొరికే వస్తువు
అనుకొంటే, అది మీకు
లభించే స్థలం
పినాకినిసూపర్ మార్కెట్

★

చేదునంతా తీసివేసి
అచ్చమైన తీపుగలిపిన
ఉగాది
శుభకాంక్షలతో

— పినాకినికుటుంబం

(3వ పేజీ చూడండి)



## బాష్పాంజలి

29-3-75 తేదిన బొంబాయిలో కనుమూసిన ప్రముఖ ముత్యముల వ్యాపారస్థులు మొగ లూరు హైస్కూల్, నాగిరెడ్డిపల్లె ప్రైమరీ హెల్త్ సెంటర్, నేత్రశిబిరముల దాతలు అయిన

## స్వర్గీయ శ్రీ కదిరి వేంకటరామానుజయ్య

( కె. వి. రామానుజయ్య ) గారి

**ఉత్తరక్రియలు 9-4-75 తేదిన నాగిరెడ్డిపల్లెలోని వారి స్వగృహమున జరిగినవి**

వారి వియోగబాధతో అనుక్షణం కుమిలిపోతూ, వారి పవిత్ర ఆత్మశాంతికై భగవంతుని ప్రార్థిస్తున్న

కదిరి రంగమ్మ, ధర్మపత్ని కదిరి తిరుపతిరావు, కుమారుడు కదిరి నరసింహయ్య, సోదరుడు
కమ్మిశెట్టి తిరుపతమ్మ, కమ్మిశెట్టి రమణమ్మ, కొట్టే రుక్మిణమ్మ, కదిరి శకుంతల కుమార్తెలు
కదిరి రాజ్యలక్ష్మి, కోడలు మరియు బంధుమిత్రులు.

# నెల్లూరు గుచ్ఛెళ్ళు

విమర్శకుడు

## ఉగాది ఆకాంక్ష

పేరు ఎంతబాగుందో, అంత ఆనందంగా, అంత ఆహ్లాదంగా తెల్లార్పి పోయింది 'ఆనంద'. 'రాక్షస' పేరును సార్థకం చేసుకుంటుందో, రాగరంజితంగా గడుపుతుందో చూడాలి!

ఏమైనా నూతనసంవత్సరం మా పాఠకులకు, ప్రకటనదారులకు, స్నేహితులకు, శ్రేయోభిలాషులకు శుభప్రదంగా, సంతోషదాయకంగా వుండాలని మా ఆకాంక్ష.

## ఎవరో తప్పుకు ప్రయాణీకులకు శిక్ష!

మద్రాసు-విజయవాడ ఆర్. టి. సి బస్సులో ఒక ప్రయాణీకుడు వుండినాయట. అర్ధరాత్రిసమయంలో తడ చెక్‌పోస్టువద్ద పట్టుకున్నారట; 50 మంది ప్రయాణీకులను రోడ్డుపైదించివేసి, బస్సును స్వాధీనం చేసుకున్నారట ప్రయాణీకులెంతో మొత్తుకున్నా, కండక్టరు కమ్యూనిస్టుమొర్రోఅనిబొత్తుకున్నా, కలెక్టరు-డి.ఆర్ ఓ. వగైరాలను టెలిఫోన్లో కాళ్ళువట్టుకున్నా, ససేమిరా బస్సునువదలి పెట్టేదిలేదు పొమ్మన్నారట. వృద్ధులు, గర్భిణీస్త్రీలు, పిల్లలు అర్ధరాత్రి కొత్తచోట నానాఅగచాట్లకు గురైనారట.

పర్మిట్ లేకుండా విస్కీ తీసుకపోవడం నేరమే కాని అది ప్రయాణీకులబస్సు, ప్రభుత్వబస్సు. కేసు నమోదుచేసి, బస్సు ప్రయాణాన్ని కొనసాగింపజేసి, తర్వాత స్వాధీనంచేసుకోకూడదా? చట్టాలు జీవంలేనివనుకోండి, అమలు జరిపే అధికార్లు ప్రాణం, హృదయమున్నవారేగదా!

## పుట్టి రూ 1000 లకు కొంటారట!

ఈరోజు(శుక్రవారం) పుట్టి (87½ క్వింటాళ్ళు) మొలగొలుకులు రూ 1150, ఐ. ఆర్. 20 రూ 1050లు ధరవుంది. ఈ 14 తేదినుండి పుట్టి రూ 1000ల కంటే ఎక్కువ ధరపెట్టి కొనకూడదని మిల్లర్లు తీర్మానించుకున్నారట. ఇది ఎంతవరకుసాగుతుందో చెప్పలేము రు 1300ల వరకు ఒకసారి పెరిగితగ్గినతర్వాత వెయ్యి రూపాయలకు ఏ రైతుయిస్తాడు?

గతసంవత్సరం ఏప్రిల్‌కు 25 వేల టన్నులబియ్యం మిల్లర్లలెవీద్వారా వస్తే, ఈసంవత్సరం 1500 టన్నులబియ్యం వచ్చాయట. రైతులెవీకూడా ఈస్థితిలోనే వున్నట్టుంది. రాష్ట్రం బయటకూడా మన బియ్యానికి చెప్పుకోదగిన రేటులేదట. అందువల్ల మిల్లర్లు పైవిధంగా తీర్మానించుకున్నట్లున్నారు రైతులు తిడతారేమోకాని; పేదసాద వినియోగదార్లదృష్ట్యా వెయ్యి రూపాయల పరిమితి అవసరము, సముచితము అనిపిస్తుంది.

## కావలి చూలాలిచావు-అనుమానాలు

వైశ్యఇల్లాలు, ఇద్దరుబిడ్డలతల్లి, నిండు చూలాలు 4తేదీ వాళ్ళకాలి ఆస్పత్రిలోమరణించిందని;ఇది ప్రమాదంకాదు, హత్యేననే అనుమానాన్ని [illegible] చేస్తున్నారట. ఆమె పెట్రోమాక్సులైటు పేలి దెబ్బతిన్నదట; ఆమె స్టేట్‌మెంటుమీద తేడాలుకాకుండా, వ్రేలిముద్ర తీసుకోబడిందట మేజిస్ట్రేటు మరణవాఙ్మూలంలేదు; చివరివరకు ఆమె స్పృహలోనే వున్నదట 5తేది చనిపోతే, 6తేదివరకు ఆమె శవం ఆస్పత్రిలోనే వుండిపోవల్సివచ్చిందట దావఖానాలో వున్న ఆమెచెంత భర్తవగైరాలు లేకుండా పోయారట. ఈకారణాలవల్ల హత్యఅని అనుమానిస్తున్నట్లుంది.

పోలిస్ తనిఖీల్ని సరిగా నిర్వర్తించి వుంటుందనుకుంటాము. అయినా మరోసారి దర్యాప్తుచేసి సందేహాన్ని నివృత్తిచేయడం మంచిదిగదా!

## దేవాలయ సంఘాలు

ఇటీవల మునిసిపల్ రాజకీయ పోరాటమంతా దేవాలయాలమీద కేంద్రీకృతమై వున్నట్లుంది. దేవాలయ ధర్మకర్తల సంఘాలు కూడా పెద్ద అధికార కేంద్రాలుకాబోలు!

ఇటీవల పెంచలకోన, జొన్నవాడ ధర్మకర్తలసంఘాల నియామకం జరిగింది. వీటికి హోరాహోరీగా పోరాటంజరిగినట్లుంది. రెండూ ఆనం వ్యతిరేకవర్గానికి దక్కాయి–

పెంచలకోనకు– ఎం. ఎల్. ఎ. నువ్వుల వెంకటరత్నం నాయుడు, బేగా నారసింహారెడ్డి, సోమిశెట్టి నరసింహులుశెట్టి, మేగ రామకృష్ణయ్య, కలివె ఇందుమౌళేశ్వరరావు, బొల్లు పాండురంగయ్య, వీరమాచనేని రాఘవేంద్రరావుగారలు–

జొన్నవాడకు–రేబాలదమయంతి, మేనకూరు బాలకృష్ణారెడ్డి, కాటంరెడ్డి వెంకటరామరెడ్డి, డాక్టర్ జె. శంకరరావు, ఒరేపల్లి వెంకటసుబ్బయ్య, మప్పూరు చంద్రశేఖరరెడ్డి, చింతలపల్లి వెంకటకృష్ణారెడ్డి గారలు–

ట్రస్టీలుగా నియమింపబడినారు. పెంచలనరసింహుడు తనపేరుకాక్షే అర్థం చెప్పుకున్నాడు. ఈసంవత్సరం మహిళలకోటాక్రింద రామలక్ష్మమ్మ ట్రస్టీచైర్మన్‌గా వచ్చినవచ్చు. రామలక్ష్మమ్మకు కలే!

రాజకీయపోటీల్లో ఈసారి శ్రీ మాదాలస్వాం ప్రాచేశ్ని వదలివేయుండి వుండవచ్చుకాని, ఈరెండు దేవాలయాల అభివృద్ధి సంబంధించి అతను తదితరమిత్రులు చేసినసేవ, కృషి మరచిపోలేరు. కొత్తకమిటీలు ఆ కృషిని అధిగమించగలగాలి; అప్పుడే పదవుల సార్థకత.

## కాన్‌స్టేబిల్‌కు జీవితఖైదు

వెంకటాచలంలో 17-12-74 వ తేది అనాల వెంకటేశ్వర్లు అనే రైటర్ స్టేషన్లో కూర్చొని వ్రాసుకుంటుండగా సిహెడ్. వరసయ్య అనే కాన్‌స్టేబిలు పొడిచిచంపిన దారుణ సంఘటన పాఠకులకు జ్ఞాపకం వుంటుంది ఆహత్యానేరాన్ని జిల్లాసెషన్సు జడ్జి శ్రీ టి. ఎల్. [illegible] రెడ్డి విచారించి, ముద్దాయికి జీవితఖైదు విధిస్తూ ఈ రోజు (11 తేది) తీర్పుచెప్పారు.

## తండ్రిని కొడుకు చంపాడు!

రెండువారాలక్రితం పడివారి-చెర్లోపాలెంలో తండ్రిని చంపిన తనయుని వృత్తాంతాన్నిగూర్చి. ఇటువంటి ఘోరమే మరొకటి!

సౌత్ ఆములూరుమజరా వల్లెపాలెంలో 70 ఏళ్ళ వృద్ధుడు షేక్ మధార్‌సాహెబ్ 1 తేది మట్టమధ్యాహ్నం రోడ్డు చెట్టుక్రింద పడుకొని నిద్రపోతుండినాడట. అతని రెండవకొడుకుకాశీంసాహెబ్ రోకటిబండతో తండ్రి తలమీద రెండుబాదులు బాదాడట మదార్‌సాహెబ్ ఆస్పత్రిలోమరణించాడు. అతనికి 5 గురు కొడుకులట. ముద్దాయిని ఈరోజు అరెస్టుచేశారట.

## బస్‌క్రింద చావు

9 తేదీ సాయంత్రం నెల్లూరుకు దక్షిణంగా బుజబుజనెల్లూరులో కనుమూరునుండి సైకిలులోవస్తూ దర్గామిట్ట సెంటర్లు కుంటుంబిన ముగ్గురిలోని, నెల్లూరునుండి కనుమూరుకుపోతుండిన ఆర్. టి. సి. బస్సు ఎ. పి. జడ్. 5802 రాంగ్ సైడ్ పోయి ఎక్కింది. అందులో మేడిశెట్టి నాగభూషణం (24) ఆ మధ్యాహ్నం ఆస్పత్రిలో మరణించాడు. తక్కిన యిద్దరికి బలమైన గాయాలు. దర్గాగోడకూడా పడిపోయింది. డ్రైవరు షేక్ రంతుల్లా అరెస్టుగావించబడినాడు.

ఎందువల్లనో, ఈ ప్రదేశంలో ఈ విధంగా తరచు ఎన్నోదావులు సంభవిస్తున్నాయి.

## రోటరీక్లబ్

నెల్లూరు రోటరీక్లబ్‌కు కొత్తఅధ్యక్షులుగా శ్రీ కొండా గోపాలరెడ్డి, కార్యదర్శిగా శ్రీ పొమ్మిన సుబ్రహ్మణ్యం ఎన్నికైనారు

## నెల్లూరు బజారు

| | | |
|---|---|---|
| మొలగొలుకులు | పుట్టి | 1150-00 |
| ఐ. ఆర్ 20 | | 1050-00 |
| సజ్జలు<br>జొన్నలు | } | 1400-00 |
| రాగులు | | 1100-00 |
| ఉలవలు | తూము | 70-00 |
| పిల్లిపెసలు | ,, | 64-00 |
| పచ్చపెసలు | ,, | 114-00 |
| నల్లపెసలు | ,, | 114-00 |
| మినుములు | ,, | 108-00 |
| మిరపకాయలు మణుగు | | 90-0 |
| వేరుశనగకాయలు 10.కెజి. | | 22-00 |




ఉగాది అభినందనలతో

నెల్లూరు జనజీవితంతో పదునాలుగేళ్ళుగా పెనవేసుకపోయిన ఏకైక వసతి గృహం.

సభలు సమావేశాలు, విందులు వినోదాలు, వివాహాది శుభకార్యాలు ముచ్చటగా జరుపుకోడానికి అనువైన రూఫ్‌గార్డెన్ మిమ్మల్ని ఆహ్వానిస్తుంది.

ఉగాది శుభోదయ తరుణంలో- 12 తేది సాయంత్రం- రూఫ్‌గార్డెన్‌లో

వ్యాసాశ్రమ పీఠాధిపతులు

శ్రీశ్రీశ్రీ విద్యానంద స్వామీజీ

ఉపదేశం వినండి విని తరించండి.

మేనేజ్‌మెంటు.

శ్రీ రాఘవ విహార్

డీలక్సు లాడ్జి – ట్రంకురోడ్డు – నెల్లూరు ఫోన్: 333

ఎవరెస్టుఆయిల్ ఇంజన్లు

5/6 H. P.—650 RPM

8 H. P.—850 RPM



డీలర్లు:

ప్రపంచ ప్రఖ్యాతిగాంచినషావాలెస్ కంపెనీ వారి ఆలుల్ ఇంజన్లు

రాజకోట్ వారి ఎవరెస్ట్ ఇంజనులు

ఉషా ఆయిల్ ఇంజనులకు –

వావిన్ ఇండియావారి పి. వి, సి. పైపులు,

పైపు ఫిటింగ్‌లకు--

మోటార్లు - పవర్ కెపాసిటర్సు - ఆయిల్ ఇంజన్ల స్పేర్సు - జి. ఐ. ఫిట్టింగ్స్ మావద్ద దొరకును

తయారీ లోపమునకు ఒక సంవత్సరము గ్యారంటీ.

ఇంజన్లకు ఉచిత సర్వీసు చేయబడును.

A. రాజయ్య ఇంజనీరింగ్ కంపెనీ

ఫోన్: 1104

సుబేదారుపేటరోడ్డు – నెల్లూరు-1.



## బ్లడ్ ప్రషర్ గురించి భయపడవద్దు!

బ్లడ్ ప్రషర్ భయంకరమైన వ్యాధి అని చాలామందికి అపోహ. అది శాశ్వతంగా నివారణ కాజాలదని చాలామంది విశ్వాసము. యీ వ్యాధి ఏ వయస్సులో వున్నవారికైనా, ఏ దశలోవున్నా మేము నివారణచేయ గలము. వివరములకు:

ఆయుర్వేదాచార్య

డాక్టర్ యం. డి. అక్బర్

సి టి క్లి నిక్

ట్రైనరోడ్-హాలీశాలిం

మసీదుఎదుట, నెల్లూరు. (ఎ. పి.)


కావలి డి. ము కోర్టులో

Sc. 166/74

తిరుమేంపూడి కోటయ్య –వాది

1. దుద్దు గురవయ్య వగైరా –ప్రతివాదులు.

దుద్దు గురునాథం, S/O కోటయ్య, తూర్పుజంగాలపల్లెగ్రామం కావలితాలూకా. అనువారికి–

మోనెంబరున వాది నీపై దావాచేసి నందున నీకు నోటీసునిమిత్తం 19-4-75 తేదికి వాయిదా వేయబడివున్నది. నీకుగల ఆక్షేపణలకు వాయిదారోజు పగలు 10 గంటలకు పైకోర్టులో హాజరై తెలుపుకో వలెను. లేనియెడల నిపరోక్షమందు తీర్పు నింపబడును.

–వి. విశ్వేశ్వరయ్య, వాది అడ్వొకేటు.


ఖాతాదారులకు

మా మిత్రులకు

శ్రేయోభిలాషులకు

రాక్షసనామసంవత్సర

శుభాకాంక్షలు

◆

శ్రీ వెంకటేశ్వర హార్డువేర్ & పెయింట్సు కో.,

10/141/4 సంతపేట – నెల్లూరు

స్టాకిస్టు: M/s. జాన్సన్ & నికిల్‌సన్ (ఇండియా) లి.,

పిస్సి కాపురాయి తయారుదారులు



SSSS

శ్రీ సర్వోదయ సప్లయర్సు & సర్విసెస్-

SRI SARVODAYA SUPPLIERS & SERVICES-

మీ శుభకార్యములకు మంగళకరోత్సవములకు-

సౌభాగ్యసంపద ఇంద్రధనుశ్శోభ కనులపండువుగా సమకూర్చుటకు

మా నూతన షామియానాలను

(పటకుటీరములు)

— అమర్చుకొనుడు —

అమరిక - అందము - సౌలభ్యము గల మా నూతన పరికరములు మీ కళ్యాణ మండపములకు దీప్తిని సౌందర్యమును ఒసంగగలవు

మీ శుభోత్సవములకు కావలసిన అధునాతన కుర్చీలు టేబిల్సు సరికొత్తవి మావద్ద లభించగలవు.

అందరికి అందుబాటులోనున్న సరసమైన బాడుగలకు

అడ్రసు: 92. అత్తితోటఅగ్రహారం

ట్రంకురోడ్డు, నెల్లూరు Phones: 405, 534 PP


Edited Printed and Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press 170 Thipparajuvari Street. Nellore A. P.